


తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక




సంపుటి :04 సంచిక : 348 ఆంధ్ర ప్రదేశ్ సంపాదకులు బి .అనిల్ కుమార్ ఆదివారం జులై 12 2025

# రాష్ట్రంలో చంద్రబాబు నిరంకుశ పాలన సాగుతోంది

**- చట్ట ప్రకారం నిరసనలు తెలిపినా అక్రమ కేసులు ఎదుర్కోవాల్సి వస్తోందని వ్యాఖ్య**

**-సినిమా పోస్టర్ ప్రదర్శించిన యువకుడిని జైల్లో పెట్టారని మండిపాటు**


కూటమి ప్రభుత్వంపై వైసీపీ అధినేత జగన్ మరోసారి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఎక్స్ వేదికగా ఆయన స్పందిస్తూ... ప్రభుత్వాన్ని ప్రశ్నించే గొంతుకలను పోలీసు వ్యవస్థను అడ్డు పెట్టుకుని నులిమేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో ప్రజాస్వామికమైన ప్రాథమిక హక్కులకు భంగం కలుగుతోందని అన్నారు. చంద్రబాబు నిరంకుశ పాలనలో ప్రజల హక్కులు అణచివేయబడుతున్నాయని దుయ్యబట్టారు. చట్టానికి లోబడి నిరసనలు తెలిపినా అక్రమ కేసులు ఎదుర్కోవాల్సి వస్తోందని జగన్ మండిపడ్డారు. "గుంటూరు మిర్చియార్డులో రైతుల పరామర్శకు వెళ్లినప్పుడు ఒక కేసు పెట్టారు. రామగిరిలో లింగమయ్య కుటుంబాన్ని పరామర్శించేందుకు వెళ్లినప్పుడు తోపుదుర్తి ప్రకాశ్ రెడ్డిపై కేసు పెట్టారు. పొదిలిలో పొగాకు రైతులను పరామర్శించేందుకు వెళితే మూడు కేసులు పెట్టి 15 మందిని అరెస్ట్ చేశారు. పల్నాడులో పోలీసు వేధింపులకు తట్టుకోలేక ఆత్మహత్య చేసుకున్న నాగమల్లేశ్వరరావు కుటుంబాన్ని పరామర్శించేందుకు వెళితే ఐదు కేసులు నమోదు చేశారు. 131 మందికి నోటీసులు జారీ చేశారు. సినిమా పోస్టర్ ప్రదర్శించిన యువకుడిని జైల్లో పెట్టారు" అని ఆగ్రహం వ్యక్తం చేశారు. బంగారుపాళ్యంలో మామిడి రైతులను పరామర్శించడానికి వెళితే ఐదు కేసులు పెట్టి 20 మందిని కస్టడీలోకి తీసుకున్నారని జగన్ మండిపడ్డారు. వారిని అరెస్ట్ చేసినట్టు చూపించలేదని, కోర్టులో హాజరుపరచలేదని అన్నారు. తన ప్రతి పర్యటనలో అక్రమ కేసులు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. చెక్ పోస్టులు ఏర్పాటు



చేసి రైతులను రానీయకుండా చేస్తున్నారని మండిపడ్డారు. ఇందుకోసం పోలీసు వ్యవస్థను వాడుకోవడం సరికాదని అన్నారు.

# సిట్ విచారణకు డుమ్మా కొట్టిన విజయసాయిరెడ్డి

ఏపీ లిక్కర్ స్కామ్ కేసు విచారణకు మాజీ రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి డుమ్మా కొట్టారు. ఈ ఉదయం 10 గంటలకు సిట్ ముందు విచారణకు విజయసాయి హాజరుకావాల్సి ఉంది. అయితే, ఈరోజు విచారణకు తాను హాజరుకాలేనని సిట్ అధికారులకు విజయసాయి సమాచారం అందించారు. తనకు ముందుగా నిర్ణయించుకున్న కార్యక్రమాలు ఉన్నందువల్ల విచారణకు హాజరుకాలేకపోతున్నానని... విచారణకు వచ్చే తేదీని తెలియజేస్తానని చెప్పారు. ఈ కేసుకు సంబంధించి ఏప్రిల్ 18న విజయసాయి తొలిసారి సిట్ విచారణకు హాజరయ్యారు. ఆ సందర్భంగా కుంభకోణంలో కీలక సూత్రధారులు, పాత్రధారుల పేర్లను ఆయన వెల్లడించారు. ఇప్పటి వరకు ఈ కేసులో మొత్తం 11 మందిని సిట్ అధికారులు అరెస్ట్ చేశారు. వీరంతా ప్రస్తుతం రిమాండ్ లో



ఉన్నారు.మరోవైపు, ఈ ఉదయం విజయసాయి చేసిన ట్వీట్ వైరల్ గా మారింది. ఎవరైతే కర్మను చేస్తారో వారు అనుభవించక తప్పదు అనేవిధంగా భగవద్గీత శ్లోకాన్ని ఆయన పోస్ట్ చేశారు.

# ఏపీలో 5 నగరాలకు కేంద్రం 'స్వచ్ఛ సర్వేక్షణ్' అవార్డులు...

**-విశాఖకు 'మినిస్టీరియల్' అవార్డు**

**--ఈ ఏడాది స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డులు ప్రకటించిన కేంద్రం**

**-విశాఖ, గుంటూరు, విజయవాడ, తిరుపతి, రాజమండ్రి నగరాలకు అవార్డులు**

**-పరిశుభ్రత అంశంలో అవార్డులు**

ఏపీలోని 5 నగరాలు 'స్వచ్ఛ సర్వేక్షణ్' అవార్డులకు ఎంపికయ్యాయి. కేంద్ర ప్రభుత్వం తాజాగా ఈ ఏడాది 'స్వచ్ఛ సర్వేక్షణ్' అవార్డులను ప్రకటించింది. ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నం, విజయవాడ, గుంటూరు, తిరుపతి, రాజమండ్రి నగరాలు పరిశుభ్రత విషయంలో ఉత్తమ ప్రదర్శన కనబరిచినందుకు ఈ అవార్డులకు ఎంపికయ్యాయి. ఇందులో విశాఖ నగరానికి' స్పెషల్ కేటగిరీ మినిస్టీరియల్' అవార్డు దక్కగా... విజయవాడ, గుంటూరు, తిరుపతి నగరాలు 'స్వచ్ఛ సూపర్ లీగ్ సిటీస్' కేటగిరీలో ఎంపికయ్యాయి. రాజమండ్రి నగరం రాష్ట్రస్థాయి మినిస్టీరియల్ అవార్డుకు ఎంపికైంది.స్వచ్ఛ భారత్ మిషన్‌లో భాగంగా నిర్వహించే ఈ సర్వేలో పట్టణాల్లోని పరిశుభ్రత, వ్యర్థాల నిర్వహణ, పౌరుల సహకారం, స్థిరమైన పరిష్కారాలు వంటి అంశాలను పరిగణనలోకి తీసుకున్నారు.



విశాఖపట్నం రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలిచినట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ నగరాల పౌరులను, స్థానిక సంస్థలను అభినందించింది. స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డులు రాష్ట్రంలో పరిశుభ్రతపై అవగాహనను మరింత పెంచేందుకు దోహదపడతాయని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# విదేశీ డిగ్రీలతో అప్పులపాలు కావొద్దు:

**-సీజేఐ గవాయ్**

**-హైదరాబాదులోని నల్సార్ లా యూనివర్సిటీ 22వ స్నాతకోత్సవం**

**-ముఖ్య అతిథిగా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్**

**-విదేశీ డిగ్రీలు ప్రతిభను పెంచుతాయనేది అపోహ మాత్రమేనని వెల్లడి**

**-భారతదేశం నాణ్యమైన న్యాయ విద్యను అందిస్తుందని ఉద్ఘాటన**



హైదరాబాద్‌లోని నల్సార్ న్యాయ విశ్వవిద్యాలయం 22వ స్నాతకోత్సవం శనివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ బి.ఆర్. గవాయ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పి.ఎస్. నరసింహ, తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, నల్సార్ యూనివర్సిటీ ఛాన్సలర్ జస్టిస్ సుజయ్ పాల్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.సీజేఐ గవాయ్ తన ప్రసంగంలో న్యాయరంగంలోకి ప్రవేశిస్తున్న యువ న్యాయవాదులకు మరియు విద్యార్థులకు కీలక సలహాలు ఇచ్చారు. విదేశీ డిగ్రీల కోసం అప్పులు చేయవద్దని న్యాయ విద్యార్థులను మరియు వారి కుటుంబాలను ఆయన హెచ్చరించారు, భారతదేశం నాణ్యమైన న్యాయ విద్యను అందిస్తుందని నొక్కి చెప్పారు. విదేశీ డిగ్రీలు ప్రతిభను పెంచుతాయనేది అపోహ అని, ఒకరి ప్రతిభ వారి పని ద్వారా నిరూపించుకోవాలని ఆయన అన్నారు. విదేశీ డిగ్రీల కోసం కుటుంబాలపై అప్పుల భారం మోపవద్దని ఆయన సూచించారు. న్యాయ వృత్తిలో అంకితభావం మరియు ప్రజాసేవ యొక్క ప్రాముఖ్యతను కూడా ఆయన నొక్కి చెప్పారు.

# అనుమతులు లేకుండా యూనివర్సిటీ ప్రారంభించడం పెద్ద తప్పు: షర్మిల

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల కడపలోని వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ యూనివర్సిటీ విద్యార్థుల సమస్యలపై ఆందోళన వ్యక్తం చేశారు. విజయవాడలో కౌన్సిల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ (సీఓఏ) అధికారులతో భేటీ అయిన షర్మిల, విద్యార్థుల భవిష్యత్తు కోసం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీనిపై ఆమె ఎక్స్ లో స్పందించారు.

"కడప వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ యూనివర్సిటీ విద్యార్థుల పక్షాన సీఓఏ అధికారులను విజయవాడలో కలవడం జరిగింది. గత ప్రభుత్వ హయంలో సీఓఏ అనుమతులు లేకుండా అడ్మిషన్లు చేశారు. ఇప్పుడు విద్యార్థులకు సర్టిఫికెట్లు రావడం లేదు. వందలాది మంది విద్యార్థుల జీవితాలు అగమ్యగోచరంగా మారాయి. సీఓఏ అనుమతులు లేకుండా లైసెన్సులు రావడం లేదు. విద్యార్థులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు. ఈ విద్యార్థుల కష్టాలు నేను ప్రత్యక్షంగా చూశా.

ఆనాడు అనుమతులు లేకుండా యూనివర్సిటీ ప్రారంభించడం పెద్ద తప్పు. ఈ తప్పు సరిదిద్దాల్సిన బాధ్యత కూటమి ప్రభుత్వంపై ఉంది. రెండేళ్లుగా విద్యార్థులు పోరాటం చేస్తున్నా ఫలితం లేదు. వెంటనే సీఓఏ అనుమతులు తీసుకొని విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వాలని కోరాం. ఢిల్లీ స్థాయిలో సీఓఏను కలుస్తాం అని హెచ్చరించాం. ఒక నెల గడువు ఇచ్చాం. అధికారులు సానుకూలంగా స్పందించారు. ఈ తప్పును సరిద్దుతున్నాం అని హామీ ఇచ్చారు. నెల రోజుల్లో వైఎస్ఆర్ యూనివర్సిటీ విద్యార్థుల సమస్య పరిష్కారం కాకపోతే ఢిల్లీకి వెళతామని కాంగ్రెస్ పార్టీ తరపున హెచ్చరిస్తున్నాం" అని షర్మిల స్పష్టం చేశారు.



# శ్రీవారి భక్తులకు మెరుగైన సేవలను అందించేందుకు ప్రత్యేక కార్యాచరణ: మంత్రి ఆనం

**-ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం సమీక్షా సమావేశం నిర్వహిస్తున్నామన్న ఆనం**

**-160 ఆలయాల్లో భక్తుల దర్శనాన్ని సులభతరం చేశామని వెల్లడి -నాణ్యమైన ప్రసాదాలను అందిస్తున్నామన్న మంత్రి**

తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి వారి భక్తులకు మెరుగైన సేవలను అందించేందుకు తమ ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ చేపడుతోందని దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. టీటీడీలోని పలు విభాగాల్లో పని చేస్తున్న ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఈరోజు సమీక్షా సమావేశం నిర్వహిస్తున్నామని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సూచనల మేరకు ఈ సమావేశాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళతామని ఆనం చెప్పారు. సీఎం ఆమోదం పొందిన తర్వాత ఆ నిర్ణయాలను అమలు చేస్తామని తెలిపారు. రాష్ట్రంలోని 160 ఆలయాల్లో భక్తులకు దర్శనాన్ని సులభతరం చేశామని, నాణ్యమైన ప్రసాదాలను అందిస్తున్నామని చెప్పారు. 300 ఆలయాలకు ధూప, దీప, నైవేద్యాలకు నిధులు మంజూరు చేశామని తెలిపారు. 200కు పైగా ఆలయాల పునర్నిర్మాణం కోసం కామన్ వెల్ఫేర్ ఫండ్ నుంచి నిధులు మంజూరు చేశామని వెల్లడించారు



# చెత్త నుండి సంపద తయారీ కేంద్రం నిర్వహణ బేషుగా ఉండాలి

### -జిల్లా పరిషత్ సీఈఓ పి.నారాయణ మూర్తి

### -మంగవరంలో సంపద కేంద్రం నిర్వహణ తీరు తెన్నులను పరిశీలించిన సీఈవో




అక్షర విజేత నక్కపల్లి, పాయకరావుపేట : గ్రామీణ ప్రాంతాలలో చేపట్టే పరిశుభ్రత,పారిశుద్ధ్యం కార్యక్రమంలో భాగంగా సచివాలయాలలో ఏర్పాటుచేసిన చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలను సక్రమంగా నిర్వహించాలని మండల పరిషత్ అధికారులు సహా సచివాలయం సిబ్బందిని ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ సీఈవో పి నారాయణమూర్తి ఆదేశించారు.గ్రామదర్శిని కార్యక్రమంలో భాగంగా శనివారం ఆయన స్థానిక మండల పరిషత్ పరిపాలన అధికారి (ఏవో) చింతలపాటి రవికుమార్ వర్మ సహా ఆ గ్రామ ప్రజా ప్రతినిధులతో మంగవరం పంచాయతీలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులతో పాటు ఆ గ్రామంలో ఏర్పాటు చేసిన చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన ఆ గ్రామంలో గల సంపద తయారీ కేంద్రం నిర్వహణ, అమలు తీరు తెన్నుల గురించి సచివాల సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.పంచాయతీ వీధులలో పేరుకుపోయిన చెత్తను ఎప్పటికప్పుడు సేకరించడం ద్వారా ఆయా చెత్తను తడి పొడి చెత్తగా విభజించి అవసరమైన దాన్ని ఆ గ్రామంలో గల సంపద తయారీ కేంద్రానికి తరలించడం ద్వారా సంపాదన తయారు



చేసుకోవాలని సీఈవో సిబ్బందికి సూచించారు. సంపద తయారీ కేంద్రం నిర్వహణ విషయమై ఎట్టి పరిస్థితిలలోనూ అశ్రద్ధ చేయకుండా ఎప్పటికప్పుడు పరివేక్షిస్తుండాలని సిఈఓ నారాయణమూర్తి సచివాలయ సిబ్బందిని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆ గ్రామ సర్పంచ్, ఎంపీటీసీలు, సచివాల సిబ్బంది సహ ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు



# ఆర్యవైశ్య కళ్యాణ మండపానికి నిధులు కేటాయిం చాలని వినతి....

### -రాజ్యసభ సభ్యులు పాక సత్యనారాయణకు వినతి పత్రాన్ని అందించిన భీమవరం మండల ఆర్యవైశ్య సంఘు సభ్యులు....

అక్షరవిజేత,భీమవరం

భీమవరం మండలంలో ఆర్యవైశ్య కళ్యాణ మండపానికి ఎంపీ నిధులు కేటాయించాలని మండల ఆర్యవైశ్య సంఘ సభ్యులు కోరారు. శనివారం రాజ్యసభ సభ్యులు పాక సత్యనారాయణకు భీమవరంలోని వారి కార్యాలయంలో వినతిపత్రాన్ని అందించారు. మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పర్రిపాటి శ్రీనివాస్ మాట్లాడుతూ భీమవరం మండలంలోని 33 గ్రామాల ఆర్యవైశ్యులు, సంఘ సభ్యుల సహాయ సహకారాలతో భీమవరం మండలం దిరుసుమర్రు గ్రామంలో 27 సెంట్లు స్థలాన్ని సేకరించి రిజిస్ట్రేషన్ చేయించడం జరిగిందని, ఈ స్థలంలో ఆర్యవైశ్యుల కళ్యాణ మండపాన్ని ఏర్పాటు చేయాలని అనుకుంటున్నామని, కళ్యాణ మండపానికి ఎంపీ నిధుల కేటాయించాలని కోరుతున్నామని అన్నారు. దీనిపై రాజ్యసభ సభ్యులు పాక సత్యనారాయణ మాట్లాడుతూ తప్పకుండా కళ్యాణ మండపానికి నిధులు వచ్చేలా కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి సోము, రంగ వరప్రసాద్, కోశాధికారి సోము వెంకటేష్, బచ్చు కాశీ, జూలూరి నాగేశ్వరావు, వబిలిశెట్టి రంగారావు, శ్రీకాంత్, పర్రిపాటి పుల్లారావు, సంకా గోపి, గూడూరి బాల మురళి, చెక్క శ్రీనివాస్, చల్లగాండ్ల వెంకటేశ్వరావు, లక్ష్మణ్, అరసవల్లి సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.





# రాష్ట్రాన్ని పున నిర్మాణం చేసే దిశగా పాలన సాగుతుంది -ఎమ్మెల్యే మద్దిపాటి



గోపాలపురం అక్షర విజేత, గోపాలపురం మండలం బీమోలు, చిట్యాల, వెంకటాయపాలెం, చెరుకుపల్లి, గ్రామంలో ప్రారంభమైన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమానికి నియోజకవర్గ ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు హాజరయ్యారు. రాష్ట్రాన్ని పున నిర్మాణం చేసే దిశగా పాలన సాగుతుందని ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేరిస్తున్నామని గ్రామా లో విప్లవతక మార్పులు చేస్తున్నామని ఆయన అన్నారు. రాష్ట్రాన్ని సంక్షేమం కోసం నిత్యం తపిస్తున్న ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రతి ఇంటికి వెళ్లి వాళ్ళ సమస్యలను తెలుసుకుని పరిష్కరించే దిశగా పనిచేయాలని ఆదేశాలు ఇచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రొంగల సత్యనారాయణ, గ్రామ కమిటీ అధ్యక్షులు అప్పారావు, హాస్పటల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ పడమట శ్రీను, ఏం సి డైరెక్టర్ కోనకం ప్రసాద్, టిడిపి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేదు....

### -కాకినాడ ఘటనపై హెూంమంత్రి వెంటనే చర్యలు తీసుకోవాలి .. వైఎస్సార్ సిపి జిల్లా మహిళ అధ్యక్షురాలు విజయలక్ష్మి....

అక్షరవిజేత ,భీమవరం :

కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత రాష్ట్రంలో మహిళలకు రక్షణ భద్రత లేకుండా పోయిందని వైఎస్సార్ సిపి జిల్లా మహిళ అధ్యక్షురాలు కోడె విజయలక్ష్మి మండిపడ్డారు. శనివారం భీమవరంలో జరిగిన మహిళా కార్యకర్తల సమావేశంలో ఆమె మాట్లాడారు. కాకినాడ రంగరాయ కళాశాల పారా మెడికల్ విద్యార్థినులపై లైంగిక వేధింపుల ఘటనపై అధికారులందరూ పొంతన లేని సమాధానం చెబుతున్నారని ఆరోపించారు. ఎంతోమంది ఉద్యోగినులు బయటకు చెప్పలేక వేధింపులు తట్టుకుని వేదన అనుభవిస్తున్నారన్నారు. లైంగిక వేధింపులకు గురైన బాధితులకు న్యాయం చేయాలని, నిందితులను కఠినంగా శిక్షించాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా హెూంమంత్రి చర్యలు తీసుకోవాలని, బాధ్యులైన అధికారులపై కేసులు పెట్టాలని డిమాండ్ చేశారు. ఈ ఘటన రాష్ట్రంలో జరిగిన కీచక పర్వమని మండిపడ్డారు. ల్యాబ్ అసిస్టెంట్ కల్యాణ్ చక్రవర్తి మహిళల శరీర ఫోటోలు తీసి పంపడం అత్యంత దారుణమన్నారు. దీన్ని అడ్డం పెట్టకని నెల రోజులకుపైగా వారిని వేధింపులకు గురి చేయడమే కాకుండా బెదిరింపులకు సైతం పాల్పడ్డారని మండిపడ్డారు. మహిళలు మీద చెయ్యి వేస్తే తాటా తీస్తానన్న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఏమ య్యారని ప్రశ్నించారు. 50 మంది మహిళలను నెల రోజుల నుంచి వేధిస్తే ఏమి చర్యలు తీసుకున్నారని అన్నారు. రాష్ట్రంలో మహిళల ప్రాణాలకు రక్షణ లేకుండా పోయిందని, ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని లేకుంటే రానున్న రోజుల్లో మహిళ లోకం ఉద్యమం తప్పదని హెచ్చరించారు. కూటమి ప్రభుత్వంలో ప్రజలపై అధిక భారాలను మోపుతుందని, గ్యాస్ పై ఆనందంగా రూ 50 పెంచిందని, సూపర్ సిక్స్ పథకాలను కూడా అమలు చేయడం లేదని విజయలక్ష్మి విమర్శించారు. కార్యక్రమంలో గిడుతులూరి రత్నం, బోగిరెడ్డి మంజుల, కే విజయలక్ష్మి, కోడె భారతి పాల్గొన్నారు.





# పసుమర్రులో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆత్మీయ సమావేశం

అక్షర విజేత పసుమర్రు

పసుమర్రు గ్రామంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ దరియా వలి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు షేక్ దరియా వలి మాట్లాడుతూ, ఈ నెల 17వ తారీఖున చిలకలూరిపేట నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం జరగనున్నట్లు తెలిపారు. రాష్ట్ర మాజీ మంత్రివిడుదల రజిని నాయకత్వంలో ఈ కార్యక్రమం జరుగుతుందని ఆయన వెల్లడించారు. పసుమర్రు గ్రామ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు శ్రేయోభిలాషులు అందరూ ఈ సమావేశంలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

# ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు ప్రత్యేక చొరవ తీసుకోవడం వల్లే మాకు న్యాయం జరిగింది... మున్సిపల్ ఉద్యోగులు..

### ప్రత్తిపాటి పుల్లారావుకు కృతజ్ఞతలు తెలిపిన మున్సిపల్ ఉద్యోగులు..

అక్షర విజేత చిలకలూరిపేట





మున్సిపాలిటీలో గతంలో జరిగిన అవుట్సోర్సింగ్ కుంభకోణం కేసులో సస్పెండ్ అయిన కొందరు మున్సిపల్ అధికారులు తిరిగి విధుల్లో చేరారు. పురపాలక శాఖ ఉన్నతాధికారులు వారి సస్పెన్షన్ను ఎత్తివేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.ఈ విషయంలో తమకు పూర్తి సహాయ సహకారాలు అందించిన స్థానిక ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావుకు మున్సిపల్ ఉద్యోగులు శాలువ కప్పి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా, ఉద్యోగుల సమస్యను ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు దృష్టికి తీసుకెళ్లి, దాని పరిష్కారానికి కృషి చేసిన 10వ వార్డు కౌన్సిలర్ బేరింగ్ మౌలాలికి కూడా ఉద్యోగులు మరియు ఎమ్మెల్యే ప్రత్తిపాటి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఉద్యోగులు మాట్లాడుతూ ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు గారు ప్రత్యేక చొరవ తీసుకోవడం వల్లే మాకు న్యాయం జరిగిందని తెలిపారు, తిరిగి విధుల్లో చేరడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ షేక్ బేరింగ్ మౌలాలి. మున్సిపల్ ఉద్యోగులు షేక్ అబ్దుల్ ఖాదర్. జమీర్. రమేష్ తదితరులు ఉన్నారు.

# ఇంటి నివేశ స్థలం మంజూరుకి సచివాలయంలో ఆన్లైన్ ద్వారా ధరకాస్తు చేసుకోవాలి..-తాసిల్దార్ జె విజయశ్రీ

అక్షర విజేత ఎడ్లపాడు



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వారిచే హౌసింగ్ ఫర్ ఆల్ స్కీమ్ లో భాగంగా ఇంటి నివేశ స్థలం లేని నిరుపేదలందరూ కూడా మీ గ్రామ సచివాలయం ద్వారా ఇంటిని వేశన స్థలము మంజూరు కై అర్జీని దాఖలు పరుచుకోవాల్సిందిగా ఎడ్లపాడు మండల తహసీల్దార్ విజయశ్రీ ఒక ప్రకటన లో ప్రజలను కోరారు. మండల పరిధిలోని అన్ని గ్రామాలలో ఇంటి స్థలం లేని వారు ఇంటి స్థలం కోసం అర్జితోపాటు కుటుంబమునకు జారీ కాబడిన రేషన్ కార్డు, కుటుంబ సభ్యులందరి ఆధార్ కార్డులు, పాస్పోర్ట్ సైజ్ ఫోటోలను జతపరచవలసినది గా ఆమె తెలియజేశారు.

# గంగాలమ్మ గుడి వద్ద 35 లక్షలు(రు) కలవాట్ నిర్మాణం



గోపాలపురం అక్షర విజేత, గంగాలమ్మ గుడి వద్ద నూతన కల్వర్టు నిర్మాణం, గోపాలపురం పంచాయతీ వెనుక ఉన్న కొన్ని ప్రాంతాలు వర్షాకాలంలో ముప్పుకి గురవుతున్న సంగతి తెలిసిందే, టిడిపి నాయకులు చొరవ తీసుకుని ఎమ్మెల్యే దృష్టికి తీసుకుని వెళ్ళగా, ఆ ప్రాంతాలను పరిశీలించి, ఎమ్మెల్యే నిధులుగా 35 లక్షలు (రు) ఎస్టిమేషన్ వేసి నిర్మించేలా అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఈ ఈ సందర్భంగా కాంట్రాక్టర్ ఎస్.కె జిలాజీ కల్వర్టు పనులను ప్రారంభించినట్లు ఆయన తెలిపారు.

# కుటుంబంతో మతి స్థిమితం లేని మహిళపై దాడి

అక్షర విజేత కపిలేశ్వరపురం



డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మండపేట నియోజకవర్గం కపిలేశ్వరపురం మండలం అగ్రహారం గ్రామంలో శనివారం ఉదయం మతిస్థిమితం లేని మహిళపై దాడి చేశారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి శనివారం ఉదయం కన్నా రాంబాబు భార్య కన్నా సాయి రామలక్ష్మి, కన్నా మంగ, కుమారుడు కన్నా సాయికుమార్, వీరు ఇరువురు కలిసి మతిస్థిమితం లేని మేడిని లక్ష్మి ని చెవులు వెంబడి రక్తం వచ్చేటట్టు కొట్టారు. దీనిపై ఆమె కుమారులు అంగర పోలీస్ స్టేషన్ వారికి ఫిర్యాదు చేశారు. ప్రస్తుతం ఆమెను గవర్నమెంట్ హాస్పిటల్ లో డాక్టర్స్ అబ్జర్వేషన్ లో పేషెంట్ కు చికిత్స అందిస్తున్నారు.

# పేదల ఆరోగ్యం... ఆనందమే

# ప్రత్తిపాటి ఫౌండేషన్‌కు ముఖ్యం : ప్రత్తిపాటి







**- పలు ఆసుపత్రులతో కలిసి ప్రత్తిపాటి ఫౌండేషన్ పేదలకు నాణ్యమైన వైద్యసేవలు ఉచితంగా అందిస్తోంది : ప్రత్తిపాటి**

**- 36 ఉచిత వైద్యశిబిరాలతో లక్షలమందికి కంటిచూపు, ఇతర వైద్యసేవలు అందించింది : ప్రత్తిపాటి**

**- త్వరలో తిరుపతి బర్డ్స్ ఆసుపత్రితో కలిసి కీళ్ల మార్పిడి వైద్యశిబిరం నిర్వహించనుంది : ప్రత్తిపాటి**

**- వ్యాపారవేత్త అరవిందకుమార్ సాయంతో 42 రకాల వైద్యపరీక్షలుచేసే అత్యాధునిక యంత్రాన్ని తాజాగా ప్రజలకోసం అందుబాటులోకి తీసుకొచ్చింది :ప్రత్తిపాటి**

అక్షర విజేత చిలకలూరిపేట

ప్రజలకు మెరుగైన కంటివైద్యం అందించించాలన్నసదాశయంతో ప్రభుత్వం కొన్ని వైద్యసంస్థలతో కలిసి మెరుగైన వైద్యసేవలు అందిస్తోందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు చెప్పారు. శంకర్ నేత్రాలయం వంటి ఆసుపత్రులు ప్రజలకు అందించే సేవల్లో ప్రభుత్వ తోడ్పాటు కూడా ఉందన్నారు. కంటి ఆపరేషన్లు చేయించుకునే ఒక్కో వ్యక్తికి ప్రభుత్వం రూ.2వేల ఆర్థిక సాయం అందిస్తోందని ప్రత్తిపాటి చెప్పారు. ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక ప్రత్తిపాటి గార్డెన్స్ లో ఏర్పాటుచేసిన 36వ వైద్య శిబిరాన్ని ప్రారంభించిన మాజీమంత్రి, 35వ వైద్యశిబిరంలో ఆపరేషన్లు చేయించుకున్న వారికి ఉచిత కళ్లద్దాలు అందించారు. అనంతరం దండమూడి హెల్త్ ఆఫీస్ సర్వీస్ (డీ.హెచ్.ఓ.ఎస్) వారు అందుబాటులోకి తీసుకొచ్చిన అధునాతన వైద్యపరీక్షల యంత్రాన్ని ప్రత్తిపాటి లాంఛనంగా ప్రారంభించారు. యంత్రంతో 42 రకాల వైద్యపరీక్షలు చేయవచ్చని, అతి తక్కువఖర్చుతోనే ప్రజలకు పరీక్షలు నిర్వహిస్తామని డీ.హెచ్.ఓ.ఎస్ డైరెక్టర్ దండమూడి అరవింద్ కుమార్, ఎమ్మెల్యే ప్రత్తిపాటికి తెలియచేశారు.




పేదల ఆరోగ్యం కోసం ప్రభుత్వం చేసే సాయంలో కొన్ని స్వచ్ఛందసంస్థలు.. దాతలు భాగస్వాములు కావడం నిజంగా అభినందనీయమన్నారు. ప్రత్తిపాటి ఫౌండేషన్ ఇప్పటివరకు శంకర్ నేత్రాలయం, మణిపాల్, కిమ్స్, సెంటినీ వంటి వైద్యసంస్థలతో కలిసి 36 వైద్య శిబిరాలు నిర్వహించడం జరిగిందన్నారు. కంటి వైద్యశిబిరాల నిర్వహణతోనే ప్రజలకు ఎక్కువగా మేలు జరుగుతుందన్న ప్రత్తిపాటి, కుల..మతాలకు అతీతంగా పేదలకు సేవచేసే భాగ్యం ఫౌండేషన్ కు దక్కడం గొప్ప విషయమన్నారు. ఇకపై ఫౌండేషన్ నిర్వాహకులు ప్రతి 3 నెలలకు ఒక వైద్య శిబిరం నిర్వహిస్తారని ప్రత్తిపాటి చెప్పారు.

**రూ.700లకే 42 రకాల వైద్యపరీక్షలు.... 20 నిమిషాల్లోనే పూర్తి వివరాలు.**

త్వరలోనే టీటీడీ ఆధ్వర్యంలోని బర్డ్ ఆసుపత్రితో కలిసి ఉచిత కీళ్లమార్పిడి చికిత్సలు కూడా చేయబోతున్నట్టు ప్రత్తిపాటి చెప్పారు. ప్రముఖ వైద్యులు డాక్టర్ జగదీశ్ నేత్రత్వంలోని బృందం పేదలకు మోకాళ్ల సంబంధిత వైద్యసేవలు అందిస్తుందన్నారు. అరవింద్ కుమార్ 42 రకాల వైద్యపరీక్షలు చేసే యంత్రాన్ని ప్రజలకోసం అందుబాటులోకి తీసుకొచ్చారని, రూ.700లకే అన్నిరకాల వైద్యపరీక్షలు చేయించుకోవచ్చన్నారు. 42 వైద్యపరీక్షల సమాచారం కేవలం 20 నిమిషాల్లోనే రోగుల ఫోన్లకు అందించడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సాంకేతిక పరిజ్ఞానం ద్వారా ప్రజల ఆరోగ్యపరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని ప్రత్తిపాటి చెప్పారు.

**ప్రజల ఆరోగ్యమే ముఖ్యమనే నాయకుడు ఉండటం పేట ప్రజల అదృష్టం : అరవింద్ కుమార్ (డీ.హెచ్.ఓ.ఎస్ డైరెక్టర్)**

ప్రజల ఆరోగ్యమే మాకు ముఖ్యమనే నాయకుడు మీకు దొరకడం నిజంగా పేట ప్రజల అదృష్టమని, మేం తయారుచేసిన మిషన్ గురించి చెప్పిన వెంటనే ప్రత్తిపాటి సంతోషించారని డీ.హెచ్.ఓ.ఎస్ డైరెక్టర్ అరవింద్ కుమార్ తెలిపారు. అలాంటి మిషన్లు మరిన్ని తయారుచేసి గ్రామీణ ప్రజలకు ఉచితంగా వైద్యపరీక్షలు చేయాలని ప్రత్తిపాటి చెప్పడం చాలా సంతోషం కలిగించిందని అరవింద్ కుమార్ చెప్పారు. కార్యక్రమంలో శంకర్ ఆసుపత్రి శ్రీనివాసరావు, డాక్టర్ సుధీర్, మాజీ ఎమ్మెల్యే కందిమళ్ళ జయమ్మ, డాక్టర్ ముద్దన రమేష్, టీడీపీ నాయకులు నెల్లూరి సదాశివరావు, షేక్ టీడీపీ కరీముల్లా, జవ్వాజి మధన్, పఠాన్ సమాధ్ ఖాన్, మద్దుమలా రవి కందుల రమణ, కంచర్ల శ్రీనివాసరావు, మారెళ్ళ అప్పారావు, పట్టణ సిఐ రమేష్, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అల్లూరి తెల్లవర్ణ బారీ చిత్రపటం ఆవిష్కరణ...

**-విప్లవ వీరుడు, స్ఫూర్తి ప్రదాత అల్లూరి .. పలువురు వక్తలు....**

అక్షరవిజేత,భీమవరం :

సాహసానికి సంకల్పానికి అల్లూరి ఓ సందేశమని, దేశభక్తికి త్యాగానికి అల్లూరి సీతారామరాజు మనందరికీ ఆదర్శమని లయన్స్ క్లబ్ అధ్యక్షులు బోండా రాంబాబు అన్నారు. విప్లవ వీరుడు అల్లూరి విద్యాభ్యాసం చేసిన భీమవరం లూథరన్ హైస్కూల్లో శనివారం అల్లూరి మెమోరియల్ హాల్ పునః నిర్మాణ సాధన కమిటీ ఆధ్వర్యంలో అల్లూరి తెల్లవర్ణ భారీ చిత్రాన్ని ఆవిష్కరించారు. బీజేపీ జిల్లా కార్యదర్శి అల్లూరి సాయి దుర్గరాజు, సిపిఎం జిల్లా కార్యదర్శి జేఎన్ వి గోపాలన్ మాట్లాడుతూ మన్యం వీరుడు అల్లూరి స్వాతంత్ర్యోద్యమం భారతదేశ చరిత్రలో సువర్ణ ధ్యాయమని, భవితరాల్లో ఆయన ఆశయాలు తెలియ జేయాలంటే వారి విగ్రహాలు శాశ్వత నిర్మాణాలు చిత్రప టాలు జయంతి వర్ధం తిలు



గ్రామగ్రామాన నిర్వహిం చాలని అన్నారు. నిర్వాహ కులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ పాఠశాలలో కళాశాలలో అల్లూరి చిత్రపటాలను విగ్రహాలను నెలకొల్పడం గొప్ప విశేషమని అన్నారు. అల్లూరి విద్యను అభ్యసించిన లూథరన్ హైస్కూల్లో అల్లూరి విగ్రహం చిత్ర పటం లేకపోవడంతో మోగల్లు అల్లూరి స్మారక కమిటీ నిర్వాహకులు మంతెన



యోగేంద్ర బాబు, డిఎస్ రాజు లు స్పందించి భారీ తెల్లవర్ణ చిత్రపటాన్ని అందించారని తెలిపారు. రానున్న రోజుల్లో అన్ని గ్రామాల్లోనూ అల్లూరి చిత్రపటాలను అందిస్తామని అన్నారు. కార్యక్రమంలో హైస్కూల్ హెచ్ ఎం మణిరాజ్, ఏవో సునీత కుమార్, కొండ్రు శ్రీనివాస్, విజ్జురోతి రాఘ వులు, గొల్లమందల జ్ఞాన కుమార్, శాంతి స్వరూప్ తదితరులు పాల్గొన్నారు



# నైతిక విలువలు నేర్పిన మహోన్నత ఉపాధ్యాయు రాలు శిష్టా భారతీలక్ష్మి ....

**-ఈనెల 23న 35 మంది పేద విద్యార్థులకు మెరిట్ స్కాలర్ షిప్స్ అందజేత...**

అక్షరవిజేత ,భీమవరం

నిరంతర విద్య చైతన్య స్రవంతిగా విద్యార్థుల భవిష్యత్తే ఊపిరిగా హిందీ భాషతోపాటు తెలుగు శతకాలు చదివించి విద్యార్థుల్లో నైతిక విలువలు నేర్పిన మహోన్నత ఉపాధ్యాయుని శిష్టా భారతీ లక్ష్మి ఉపాధ్యాయ వ్యవస్థకే ఆదర్శమని ఎస్ సిహెచ్ బిఆర్ఎం హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు బి శ్రీనివాసరావు, రచయిత కలిగోట్ల గోపాలశర్మ అన్నారు. శనివారం భీమవరంలో శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో శిష్టా భారతీ లక్ష్మి సంతాప సభ నిర్వహించారు. ముందుగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ 30 ఏళ్లుగా హిందీ తెలుగు భాషల ప్రాచుర్యానికి విశేష కృషి చేసారని అన్నారు. 3 తరాల ఉపాధ్యాయునిగా శిష్టా భారతీ లక్ష్మి అందించిన సేవలు అద్వి తయమని అన్నారు. కార్యక్ర మ నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ శిష్టా భారతీ లక్ష్మి సేవలను కొనియాడుతూ ఈనెల 23న భారతి లక్ష్మి పేరిట 35 మంది ప్రతిభ కలిగిన పేద విద్యా ర్థులకు మెరిట్ స్కాలర్ షిప్స్ లను అందజేస్తున్నామని అన్నారు.

# మేధావులు తమ విజ్ఞానాన్ని విద్యార్థులకు అందించాలి...

అక్షరవిజేత,భీమవరం:

మేధావులు ఉన్నత స్థానాల్లో ఉన్న సీనియర్లు ప్రస్తుత విద్యార్థులకు తమ తమ అనుభవాలతో ఇంటర్నెట్ షిప్లు సౌకర్యం కల్పించటం, ప్రత్యేక సెమినార్లు ఏర్పాటు చేస్తే బాగుంటుందని ఈ దిశగా పూర్వ విద్యార్థులు ఆలోచించాలని భీమవరం ఎస్ ఆర్ కే ఆర్ ఇంజనీరింగ్ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ సాగి రామకృష్ణ నిశాంత్ వర్మ సూచించారు. కళాశాలలో 1996- 2000 బ్యాచ్ లో సివిల్ ఇంజనీరింగ్ పూర్తి చేసిన పూర్వ విద్యార్థుల రజితోత్సవ వేడుకలు శనివారం కళాశాల ప్రాంగణంలో జరిగాయి. కార్యక్రమానికి సివిల్ ఇంజనీరింగ్ హెడ్ డాక్టర్ జి శ్రీ బాల అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కళాశాల ఉపాధ్యక్షులు ఎస్వీ రంగరాజు, డైరెక్టర్ డాక్టర్ ఎం జగపతి రాజు, ప్రిన్సిపల్ డాక్టర్ కె వి మురళీకృష్ణంరాజు మాట్లాడుతూ విద్యా విధానంలో ఎన్నో మార్పులు చోటు చేసుకున్నాయని, అందువలన విద్యార్థులకు ఎప్పటికప్పుడు లేటెస్ట్ టెక్నాలజీస్ ని అందించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ప్రపంచంలో మేధావులుగా ఉన్న పూర్వ విద్యార్థులు కూడా తమ వంతు విద్యాప్రగతికి సహకారం అందించాలని కోరారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల అసోసియేషన్ కు చెందిన ప్రొఫెసర్ వి కే విశ్వనాథరాజు, ప్రొఫెసర్ జివి పద్మరాజు లు మాట్లాడుతూ పూర్వ విద్యార్థుల సంఘం చేస్తున్న కృషిని వివరించారు. ఈ సందర్భంగా డాక్టర్ యూ వెంకటపతిరాజు డాక్టర్ పి.ఎ. రామకృష్ణంరాజు, ప్రొఫెసర్ అర్జునరాజు, ప్రొఫెసర్ శివరామరాజు,






ప్రొఫెసర్ రామరాజులను ఘనంగా సత్కరించారు. పలువురు పూర్వ విద్యార్థులు యూఎస్ నుంచి కూడా వచ్చి ఈ కార్యక్రమంలో పాల్గొనడం విశేషం

# అర్చకులు కొమ్ము శ్రీనివాస్‌కు సత్కరించిన మహిళా సంఘం సభ్యులు....



అక్షరవిజేత ,భీమవరం :

గురు పౌర్ణమిని పురస్కరించుకుని మెంటే వారి తోటలోని శ్రీబాల త్రిపుర సుందరి అమ్మవారి దేవస్థానంలో అర్చకులు కొమ్ము శ్రీనివాస్ ను బాలత్రిపుర సుందరి మహిళ సేవా సంఘం సభ్యులు సత్కరించారు. శ్రీనివాస్ కు శాలువ కప్పి సత్కరించి మాట్లాడారు. గత 4 ఏళ్లుగా శ్రీబాల త్రిపుర సుందరి అమ్మ వారి దేవస్థానం అర్చకులుగా శ్రీనివాస్ అందిస్తున్న సేవలు ఎలనలేనివని అన్నారు.

# రాష్ట్ర ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు ఏచూరి శివ మాతృమూర్తి అనసూయమ్మ పెద్ద కర్మలో కార్యక్రమంలో పాల్గొని నివాళులర్పించిన చిలకలూరిపేట మీడియా మిత్రులు

అక్షర విజేత గురజాల

రాష్ట్ర ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు ఏచూరి శివ మాతృమూర్తి ఏచూరి అనసూయమ్మ పెద్ద కర్మ కార్యక్రమం గురజాలలో జరిగింది. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్, ప్రెస్ క్లబ్ చిలకలూరిపేట అధ్యక్షులు అడపా అశోక్ కుమార్, మాజీ కౌన్సిల్ నంబర్ షేక్ మస్తాన్ వలి, ప్రెస్ క్లబ్ సెక్రటరీ దరియా వలి, విశాలాంధ్ర ఎడ్లపాడు రిపోర్టర్ దాసు తదితరులు పాల్గొన్నారు. వారు అనసూయమ్మ చిత్రపటానికి నివాళులర్పించి, వారి ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు.



# జిల్లా వ్యాప్తంగా కొనసాగుతున్న "ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ జోన్" తనిఖీలు





**-భీమవరం పట్టణంలో గల ఎస్.ఆర్.కె.ఆర్ మరియు విష్ణు కళాశాలలకు సమీపంలో గల పాన్, కిరాణా దుకాణాల నందు జిల్లా అదనపు ఎస్పీ వి.భీమారావు ఆధ్వర్యంలో విస్తృత సోదాలు......**

అక్షరవిజేత,భీమవరం:
విద్యా సంస్థల సమీపంలో మాదకద్రవ్యాలు, గంజాయి మరియు సిగరెట్ల అమ్మకాలను పూర్తిగా నిరోధించాలనే లక్ష్యంతో రాష్ట్ర డిజిపి హరీష్ గుప్తా ఉత్తర్వుల మేరకు పశ్చిమ గోదావరి జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి , ఐపీఎస్., ఆదేశానుసారం "ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ జోన్" కార్యక్రమంలో భాగంగా పోలీసు అధికారులు జిల్లా వ్యాప్తంగా ఉన్న పాఠశాల/కళాశాలల సమీపంలో ఉన్న దుకాణాలలో ఆకస్మిక దాడులు చేసి, క్షుణ్ణంగా సోదాలు నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్ర మంలో భాగంగా జూలై 12 న శనివారం నాడు భీమవరం పట్టణంలో గల ఎస్.ఆర్.కె.ఆర్ మరియు విష్ణు కళాశాలలకు సమీపంలో గల పాన్, కిరాణా దుకాణాల నందు నిర్వహించిన తనిఖీల్లో జిల్లా అదనపు ఎస్పీ వి.భీమా రావు స్వయంగా పాల్గొని, సోదాలు నిర్వ హించడం జరిగింది. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ వి.భీమారావు మాట్లా డుతూ...... విద్యార్థుల భవి ష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఈ 'ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ జోన్' కార్యక్రమాన్ని చేపడుతు న్నామని, దుకాణ యజమా నులు తమ లాభాల కోసం విద్యార్థుల జీవితాలతో ఆడుకోవద్దని, పోలీసు అధి కారుల ఆదేశాలను ధిక్కరిస్తూ, చట్ట విరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరికలు జారీ చేశారు. విద్యార్థులు కూడా మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, వాటి వల్ల కలిగే నష్టాలపై అవగాహన పెంచు కోవాలని తెలియజేశారు. జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న సోదాల్లో కొన్ని దుకాణాల్లో అక్రమంగా నిల్వ ఉంచిన పొగాకు ఉత్పత్తులను



స్వాధీనం చేసుకోవడమే కాకుండా, దుకాణ యజమానుపై కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. కళాశాలల విద్యార్థులను లక్ష్యంగా చేసుకుని, గంజాయి, మాదకద్రవ్యాలు, మరియు సిగరెట్లను విక్రయిస్తున్న వారిపై కఠిన చర్యలు తప్పవని తెలియజేశారు. విద్యాసంస్థలలో మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయం మరియు వినియోగానికి సంబంధించి ఏదైనా సమాచారం ఉంటే తక్షణమే పోలీసులకు తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టూ టౌన్ ఇన్స్పెక్టర్ కాళీ చరణ్, ఈగల్ టీమ్స్, టూ టౌన్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు

---

# గంజాయి అక్రమ రవాణ నియంత్రణే లక్ష్యంగా భీమవరం టౌన్ రైల్వే స్టేషన్లో ఆకస్మిక తనిఖీలు.....

**భీమవరం టూ టౌన్ పోలీసులు, ఈగల్ టీమ్స్, రైల్వే పోలీసులు నిర్వహించిన సంయుక్త తనిఖీల్లో పాల్గొన్న జిల్లా అదనపు ఎస్పీ వి. భీమారావు ........**

అక్షరవిజేత ,భీమవరం:
రైళ్ళలో గంజాయి అక్రమ రవాణను పూర్తిగా అరికట్టాలనే లక్ష్యంతో రాష్ట్ర డిజిపి హరీష్ గుప్తా ఉత్తర్వుల మేరకు పశ్చిమ గోదావరి జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి , ఐపీఎస్., ఆదేశానుసారం జిల్లా అదనపు ఎస్పీ వి. భీమరావు ఆధ్వర్యంలో భీమవరం టూ టౌన్ పోలీసులు, ఈగల్ టీమ్స్, రైల్వే పోలీసులు, డాగ్ స్క్వాడ్ బృందాలు సంయుక్తంగా జూలై 11 న శుక్రవారం రాత్రి 11 గంటల సమయంలో భీమవరం టౌన్ రైల్వే స్టేషన్ నందు ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అదనపు ఎస్పీ వి.భీమారావు మాట్లాడుతూ.......గంజాయి ప్రధానంగా ఒడిస్సా రాష్ట్రం నుండి ట్రెయిన్స్ ద్వారా ఇతర ప్రాంతాలకు అక్రమంగా రవాణ అవుతుందన్న పోలీసు నిఘా వర్గాల సమాచారంతో ప్రత్యేకంగా విశాఖ ఎక్స్‌ప్రెస్ (ట్రైన్ నెం. 17015)లో పోలీసులు విస్తృతమైన తనిఖీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. విశాఖ ఎక్స్‌ప్రెస్ ట్రెయిన్ లోని అన్ని భోగీల్లో ఆకస్మిక తనిఖీలు చేపట్టి, బ్యాగులను, లగేజ్, సూట్కేసులను నార్కో టిక్ డాగ్ స్క్వాడ్ సహాయంతో క్షుణ్ణంగాపరిశీలించామన్నారు. తనిఖీలో ఎటువంటి గంజాయి లేదా ఇతర మాదక ద్రవ్యాలు



లభించలేదన్నారు. రాష్ట్రంలో గంజాయిని నియంత్రించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రత్యేకంగా ఈగల్ టీమ్స్ ను నియమించిందన్నారు. ఈగల్ టీమ్స్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఒకే రోజున వివిధ ట్రెయిన్స్లో తనిఖీలు చేప ట్టడం జరుగుతుందన్నారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాల అక్రమ రవాణ, విక్రయాలు, వినియోగం గురించి సమాచారాన్ని టోల్ ఫ్రీ నంబరు 1972కు అందించాలని జిల్లా అదనపు ఎస్పీ శ్రీ వి.భీమారావు






ప్రజలను కోరారు. ఈ తనిఖీల్లో భీమవరం టూ టౌన్ ఇన్స్పెక్టర్ జి. కాళీ చరణ్ , వారి సిబ్బంది, ఈగల్ టీమ్స్, రైల్వే పోలీసులు పాల్గొన్నారు.





# పేదవారికి అభయ హస్తం సీఎం సహాయ నిధి...

**-12 మంది లబ్ధిదారులకు రూ 6 లక్షలను అందించిన ఎమ్మెల్యే అంజిబాబు.....**





అక్షరవిజేత,భీమవరం :
ఆపదలో ఉన్న వారికి పేదవారికి అభయ హస్తం సీఎం సహాయ నిధి అని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజ నేయులు (అంజి బాబు) అన్నారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో భీమవరం నియోజకవర్గంలోని 12మంది లబ్ధిదారులకు రూ 6,03,958 చెక్కులను ఎమ్మెల్యే అంజిబాబు వారికి అందించారు. సీఎం సహాయ నిధి వైద్య పరంగా ఎంతో ఉపయోగపడుతుందని, ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులను సద్వినియోగం చేసుకోవాలని, పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగానే సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు అంది స్తున్నామని అన్నారు. ఏడాది కాలంలో భీమవరం నియోజక వర్గంలో 222 మందికి రూ 2, 06,07,905 లను అందించా మని తెలిపారు. కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు వీర మహిళలు పాల్గొన్నారు.

# చంద్రబాబు తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం.

**-రాష్ట్ర టీడీపీ నేత, మాజీ జెడ్పీటిసి మునస్వామి.**

అక్షరవిజేత, రామకుప్పం:
రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం విజయవంతంగా చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల ద్వారా రాష్ట్రంలోని సకలజనుల సర్వతో ముఖ అభివృద్ధి సాధ్యమని మాజీ జడ్పీటీసీ, రాష్ట్ర టీడీపీ ఎస్ సి సెల్ ఉపాధ్యక్షుడు మునస్వామి పేర్కొన్నారు. శనివారం ఆయన మండల పరిధిలోని బల్ల పంచాయతీ పెద్దకూరబరపల్లి గ్రామంలో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో పాల్గొని కాలంలో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలప్పుడు ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్ హామీలను అమలు చేయడం జరిగిందని వివరించారు. ప్రతినెలా ఒకటో తేదీన 4000 రూపాయల పింఛన్లు అందడం జరుగుతున్నది అన్నారు. మహిళలకు దీపం టు పథకం కింద ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఇవ్వడం జరుగుతున్నదని వివరించారు. తల్లికి వందనం పథకం కింద ఒక ఇంటిలో ఎంతమంది విద్యార్థులు ఉంటే అంతమందికి డబ్బులు వారి తల్లుల ఖాతాలో జమ చేయడం జరిగిందన్నారు. నిరుద్యోగ సమస్య తీర్చేందుకుగాను ప్రధానంగా 16 వేల పైబడి ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. పేదలు, నిరుపేదల ఆకలి తీర్చేందుకు అన్న క్యాంటీన్లను పునః ప్రారంభించడం జరిగిందని వివరించారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకుగాను పారిశ్రామిక దిగ్గజాలను ఆహ్వానించడం జరిగిందన్నారు. మహిళలకు త్వరలో ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం జరుగుతుందన్నారు. రైతు సంక్షేమానికి చర్యలు తీసుకోవడం జరిగిందని,మామిడి రైతులను ఆదుకునేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించారని వివరించారు. కుప్పం నియోజకవర్గం అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి



చేస్తున్నారన్నారు. ఈ మేరకు సుపరిపాలనలో తొలి అడుగు పేరిట ముద్రించిన ప్రత్యేక కరపత్రాలను అందరికీ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు శ్రీనివాసులు, మూర్తి ,అశ్వత్, కో కన్వీనర్ సుబ్రహ్మణ్యం, శంకరప్ప, ఎర్రప్ప తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలే మా మొదటి ప్రాధాన్యత

**-రాష్ట్రాభివృద్ధికి కూటమి కృషి**

**-కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు**





అక్షర విజేత రావులపాలెం
డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గం ప్రజల సంక్షేమం, అభివృద్ధే మొదటి ప్రాధాన్యతగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. శనివారం రావులపాలెం మండలం ఊబలంకలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో అమలుపరిచిన హామీలు, సంక్షేమం, అభివృద్ధి గురించి వివరించారు. ప్రజల కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు. గత ప్రభుత్వ హయాంలో ప్రజలు ఎన్ని ఇబ్బందులు పడ్డారో గుర్తు చేశారు. వైసీపీ విధ్వంసానికి, కూటమి వికాసానికి మధ్య ఉన్న వ్యత్యాసాన్ని ప్రజలు గుర్తిస్తున్నారని వ్యాఖ్యానించారు. ప్రజల ఆశలకు అనుగుణంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. స్థానికంగా చిన్నారులతో ముచ్చటించి తల్లికి వందనం జమ అయ్యిందో, లేదో అడిగారు. వారు ఈ సందర్భంగా తమకు తల్లికి వందనం జమ అయ్యిందని తెలిపి ఆనందం వ్యక్తం చేశారు. కొంతసేపు వారితో ముచ్చటించారు.

# నాబార్డ్ 44వ వ్యవస్థాపక దినోత్సవం

అక్షర విజేత,ప్యాపిలి:
మండల పరిధిలోని కలచట్ల గ్రామం నందు వాటర్షెడ్ కమిటీ మరియు సొసైటీ ఫర్ రూరల్ అండ్ ఎకో డెవలప్మెంట్ వారి ఆధ్వర్యంలో రైతులతో కలిసి నాబార్డ్ 44వ వ్యవస్థాపక దినోత్సవాన్ని జరుపుకున్నారు. గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ నాబార్డ్ కలచట్ల గ్రామం నందు చేస్తున్న పథకాల గురించి వివరించడం జరిగింది. వాటర్ షెడ్ ట్రెజరర్ రవి మాట్లాడుతూ నాబార్డ్ రైతులకు గ్రామీణ ప్రాంతాలకు చేస్తున్న ఆర్థిక సహాయాన్ని అందిస్తూ వ్యవసాయ అభివృద్ధికి కృషి చేస్తుందని, వాటర్షెడ్ నందు పొలంలో యందు, వాగుల యందు పనులు, సిసిఏ ఆక్టివిటీ కింద, ఆర్ఓ వాటర్ ప్లాంట్, ట్యాంకర్లు, వ్యవసాయ పనిముట్లు మంజూరు అయినవని, మరియు జీవనోపాదుల కింద వివిధ రకాల యూనిట్లకు లోన్లు ఇవ్వడం జరిగిందని. మన గ్రామానికి ఇంతటి సహాయ సహకారాలు అందిస్తున్న నాబార్డ్ వారికి కృతజ్ఞతలు తెలియజేస్తు,సమావేశం తర్వాత మొక్కలు నాటడం, రైతులతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిఎఫ్ఎస్ సిబ్బంది ఇంజనీర్ రాకేష్ వర్మ, మేనేజర్ సుబ్రమణ్యం , సూపర్వైజర్ ఈశ్వర్ కమిటీ సభ్యులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.







# మంచి చేసేవారిని ఆశీర్వదించి మీ జీవితాలు బాగుచేసుకోండి : ప్రత్తిపాటి

- గతంలో రూ.4,200కోట్లతో నియోజకవర్గాన్ని అభివృద్ధిచేసినా కొత్తవారిని నమ్మి నష్టపోయారు
- యడ్లపాడు మండలంలో రోడ్లు కూడా వేయని చరిత్ర మాజీ అవినీతి మంత్రిది.
- రాష్ట్రాభివృద్ధి.. ప్రజలు మెచ్చే సంక్షేమం చంద్రబాబుతోనే సాధ్యమన్న పవన్ వ్యాఖ్యలపై ప్రజలు ఆలోచించాలి.
- తొలి అడుగులో భాగంగా పలుగ్రామాల్లో రూ.44 లక్షల అభివృద్ధిపనులకు శంకుస్థాపన చేసిన ప్రత్తిపాటి







అక్షర విజేత ఎడ్లపాడు, లింగారావుపాలెం, కొండవీడు,
మంచి చేసేవారిని కాదని.. మిమ్మల్ని ముంచేవారిని నమ్మి గతంలో ఎంతో నష్టపోయారని, మరలా ఆ తప్పులు పునరావృతం కాకుండా ప్రజలు ఒకేమాటపై నిలిచి కూటమిప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు కోరారు. కొండవీడు కోట ఘాట్ రోడ్డు నిర్మించింది చంద్రబాబేనని, కోటను పర్యాటకంగా అభివృద్ధిచేస్తే చిలకలూరిపేట నియోజకవర్గానికి మంచి పేరు ప్రఖ్యాతులు వస్తాయన్నారు. నాలుగేళ్లలో కొండవీడును మరింత అభివృద్ధి చేస్తానని ప్రత్తిపాటి చెప్పారు.

**రూ.44 లక్షలతో చేపట్టిన సీసీరోడ్లు..డ్రైన్ల నిర్మాణానికి శంఖుస్థాపన చేసిన ప్రత్తిపాటి**

సుపరిపాలనలో తొలి అడుగు : ఇంటింటికీ తెలుగుదేశంలో భాగంగా శనివారం ఆయన లింగారావుపాలెం, కోట, సంతపేట, చెంగిజ్ ఖాన్ పేట గ్రామాల్లో పర్యటించారు. తొలుత లింగారావుపాలెంలో దాతల సహాకారంతో ఏర్పాటుచేసిన మంచినీటి ప్లాంట్ ను ప్రారంభించిన ప్రత్తిపాటి రూ.13లక్షలతో చేపట్టిన సీసీరోడ్లు, డ్రైన్ల నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు. అనంతరం కోట గ్రామంలో రూ.8లక్షలతో, చెంగిజ్ ఖాన్ పేటలో రూ.23 లక్షలతో చేపట్టిన సీసీరోడ్లు, డ్రైన్ల నిర్మాణానికి శంఖుస్థాపనచేసి, ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు.

**ఏప్రియల్ నుంచే రూ.4వేల పింఛన్ అందించిన ఘనత కూటమిప్రభుత్వానిది...**

ప్రభుత్వం త్వరలోనే గ్రామాల్లో ఇళ్లులేని పేదలకు ముందుగా స్థలాలు కేటాయించి, తర్వాత ఇళ్ల నిర్మాణం చేపడతుందని ప్రత్తిపాటి చెప్పారు. తల్లికి వందనం సాయం అర్హతకలిగిన ప్రతి తల్లికి అందుతుందని ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. త్వరలోనే అన్నదాతాసుఖీభవ, నిరుద్యోగభృతి కూడా అమల్లోకి రానుందన్నారు. ఆగస్ట్ 15 నుంచి మహిళలు ఉచిత బస్సు ప్రయాణాన్ని కూడా ఆనందించవచ్చన్నారు. కూటమిప్రభుత్వం ఏర్పడింది మే నెలలో అయినా, ఏప్రియల్ నుంచే ఇచ్చిన హామీ ప్రకారం నెలకు రూ.4వేల పింఛన్ అందించిందన్నారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చాలన్న లక్ష్యంతోనే చంద్రబాబు విశ్రాంతి లేకుండా పనిచేస్తున్నారని, ఆయన కష్టాన్ని ప్రజలు గుర్తించాలని ప్రత్తిపాటి సూచించారు.

**పవన్ వ్యాఖ్యలపై ప్రజలు ఆలోచన చేయాలి..**

జగన్ దెబ్బకు కుదేలైన రాష్ట్రాన్ని, సర్వం కోల్పోయిన ప్రజల్ని కాపాడాలంటే చంద్రబాబుకే సాధ్యమన్న పవన్ కల్యాణ్ వ్యాఖ్యలపై ప్రజలు కూడా ఆలోచన చేయాలన్నారు. నియోజకవర్గంలో ముఖ్యంగా యడ్లపాడు మండలంలో రోడ్లు కూడా వేయని గొప్ప చరిత్ర మాజీ అవినీతి మంత్రిదని ప్రత్తిపాటి అసహనం వ్యక్తంచేశారు. రోడ్ల నిర్మాణంలో అలసత్వాన్ని సహించేది లేదని, అధికారులు.. కాంట్రాక్టర్లు సకాలంలో పనులు పూర్తిచేయకుంటే వారిపై కఠినచర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరతానని ప్రత్తిపాటి స్పష్టంచేశారు. 2014-19 మధ్య నియోజకవర్గ అభివృద్ధికి రూ.4,200కోట్లు టీడీపీ వెచ్చిందని, ప్రజలు పనిచేసేవారిని కాదని, దోచుకునేవారిని నమ్మి ఎంతో నష్టపోయారని ప్రత్తిపాటి పేర్కొన్నారు. అమరావతి, పోలవరం పూర్తిచేసి ఆ ఫలాలు ప్రజలకు అందించాలన్నదే చంద్రబాబు జీవితాశయమని, అలాంటి నాయకుడికి అండగా నిలవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందని ప్రత్తిపాటి స్పష్టంచేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు నెల్లూరి సదాశివరావు, కామినేని సాయిబాబు, మద్దూరి శ్రీనివాస్ రెడ్డి, కందిమల్ల రఘురామారావు, పోపురి వెంకయ్య, తోకల రాజేష్, సిలార్, దుర్గారావు, సుధీర్, ఏనాదుల భాస్కర్, ఏనాదుల ఆంజనేయులు, మాణిక్యారావు, హఫీజ్, అజర్, నూర్ తదితర గ్రామ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# అన్ని గ్రామాలలో విధిగా పారిశుధ్య పనులు చేపట్టాలి

-జిల్లా పరిషత్ సీఈఓ పి.నారాయణ మూర్తి

-మంగవరం పంచాయతీలో పారిశుద్ధ్య పనులను పరిశీలించిన సీఈవో











అక్షర విజేత నక్కపల్లి,పాయకరావుపేట :
అన్ని గ్రామ పంచాయతీల్లో విధిగా పారిశుద్ధ్య పనులు చేపట్టాలని ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ సీఈఓ పి నారాయణ మూర్తి మండల పరిషత్ అధికారులను ఆదేశించారు. గ్రామదర్శిని కార్యక్రమంలో భాగంగా శనివారం ఆయన స్థానిక మండల పరిషత్ పరిపాలన అధికారి (ఏవో) చింతలపాటి రవికుమార్ వర్మ సహా ఆ గ్రామ ప్రజా ప్రతినిధులతో మంగవరం పంచాయతీలో జరుగుతున్న పారిశుధ్య పనులతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా సీఈఓ నారాయణమూర్తి మండల పరిషత్, సచివాలయ సిబ్బందితో కలిసి ఆ గ్రామంలో ఇంటింటికి వెళ్లిన అయన పారిశుధ్య సిబ్బంది గ్రామంలో చెత్త సేకరణ కార్యక్రమం క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నారా? లేదా అని అక్కడ గల గృహిణులను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో చెత్త సేకరణ కార్యక్రమం సక్రమంగా నిర్వహిస్తున్నట్లు గ్రామస్తులు చెప్పడంతో సీఈవో నారాయణమూర్తి తన సంతృప్తిని వ్యక్తం చేశారు.పారిశుద్ధ్య కార్యక్రమంలో భాగంగా వీధుల్లో ఎక్కడా కూడా చెత్త అనేదే కనిపించకుండా చర్యలు తీసుకోవాలని పంచాయత కార్యదర్శి కొండారావును
సీఈవో నారాయణమూర్తి ఆదేశించారు.
తర్వాత ఆయన గ్రామంలో గల గ్రామీణ తాగు నీటి సరఫరా రక్షిత మంచినీటి పథకం ట్యాంకును పరిశీలించారు.
జల జీవన్ మిషన్ పథకం కార్యక్రమంలో భాగంగా ఎప్పటికప్పుడు మంచినీటి ట్యాంకును పరిశుభ్రం చేయడంతో పాటు క్లోరినేషన్ చేసిన మీదట గ్రామీణ వాసులకు నిత్యం పరిశుద్ధ తాగునీటిని సరఫరా చేయాలని మండల పరిషత్ అధికారులు సహా సచివాలయ సిబ్బందిని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆ గ్రామంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని (పీహెచ్సీ) సందర్శించిన ఆయన అక్కడ గల వైద్య సిబ్బందిని కలిసి ఆసుపత్రిలో ఓపి నమోదు శాతం సహా ఆసుపత్రిలో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పి హెచ్ సి లో ప్రధానంగా ఆపరేషన్ టేబుల్ కొరత వలన డెలివరీ సమయంలో శస్త్ర చికిత్సలు చేయడానికి ఇబ్బందులను ఎదుర్కొంటున్న విషయాన్ని ఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ స్వరాజ్యం సీఈఓ నారాయణమూర్తి దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన ఆయన పంచాయతీకి వచ్చే 15వ ఆర్థిక సంఘం నిధులతో పీహెచ్ లో ఆపరేషన్ టేబుల్ కొనుగోలు చేయాలని మండల పరిషత్ రవికుమార్ వర్మను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామ సర్పంచ్, ఎంపీటీసీలు, సచివాల సిబ్బంది సహ ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# మహాసభలను జయప్రదం చేయండి.


- రాష్ట్ర బిసి సంక్షేమ యువజన సంఘం అధ్యక్షులు చల్లా అనుదీప్

అక్షర విజేత,ప్యాపిలి:
ఈనెల 17న విజయవాడలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు లకా వెంగళరావు యాదవ్ ఆధ్వర్యంలో తలపెట్టిన జాతీయ బీసీ సంక్షేమ సంఘం మహాసభలను జయప్రదం చేయాలని యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు చల్లా అనుదీప్ పట్టణంలోని తన కార్యాలయంలో గోడపత్రికలను ఆవిష్కరించారు. అనంతరం జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర యువజన అధ్యక్షులు చల్లా అనుదీప్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఓబీసీలను ఒక్క తాటిపైకి తెస్తూ విజయవాడ కేంద్రంగా నిర్వహిస్తున్న మహాసభలకు కేంద్ర మంత్రులతో పాటు అతీరత మహారధులు హాజరవుతున్నారని కావున ఈ మహాసభలను జయప్రదం చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఓబీసీలను ఉద్దేశించి అన్నారు. ఓబిసిల హక్కుల సాధనకై జరుగుతున్న ఈ మహాసభలకు ఓబీసీ సోదరులంతా బాధ్యతగా పాల్గొనాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కిష్టిపాడు చంద్ర,పి.వెంకటేష్, దూదేకుల మమ్మద్ రఫీ, పచ్చ చంద్రశేఖర్ యాదవ్, షేక్ ముస్తఫా ,మంగలి రాజు, బోయ తిమ్మరాజు ,కటిక రమేష్, మేకలు ఇంటి రాజు తదితరులు పాల్గొన్నారు.

# మతోన్మాదులపై ఎఫ్ ఐ ఆర్ కేసు నమోదు

- పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసిన కుప్పం ఎస్ఐ బాబు

అక్షర, విజేత కుప్పం : కుప్పం పట్టణం, కమతమూరు వద్ద న్యాయవాది హరిత ప్రార్థన భవనం లోకి మతోన్మాదులైన రాజేంద్ర, శివ, శేఖర్ అక్రమంగా ప్రవేశించి భయభ్రాంతులకు గురిచేసి ప్రార్థన భవనంలో ఉన్న కుర్చీలన్నీ ధ్వంసం చేశారు. అలాగే ప్రార్థన భవనం గోడలో జైశ్రీరామ్, ఆర్ఎస్ఎస్ అని రాస్తూ... తక్కువ కులం అంటూ విమర్శించారని హరిత ఆందోళన వ్యక్తం చేశారు. మతోన్మాదులైన రాజేంద్ర, శివ, శేఖర్ వారితోపాటు 100 మంది అల్లరి మూకలను ప్రార్థన భవనం వద్దకు తెప్పించుకొని భయభ్రాంతులకు గురి చేశారని న్యాయవాది హరిత వాపోయారు. బూతు మాటలతో తిడుతూ... హేళనగా మాట్లాడుతూ ... మతపరమైన విద్వేషాలు రెచ్చగొడుతూ తెల్ల బట్టలు వేసుకోండి అని మహిళల పట్ల హేళనగా మాట్లాడడం చాలా దారుణమని హరిత ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే డీఎస్పీ కార్యాలయంలో శుక్రవారం న్యాయవాది హరిత, వారితోపాటు క్రైస్తవ పెద్దలు ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయమని డి.ఎస్.పి పార్థసారథిని కోరారు. డీఎస్పీ పార్థసారథి సానుకూలంగా స్పందిస్తూ... ఎఫ్ ఐ ఆర్ నమోదు చేస్తామని తెలిపారని పేర్కొన్నారు. అనంతరం కుప్పం పోలీస్ స్టేషన్ లో సబ్ ఇన్స్ పేక్టర్ ఆఫ్ పోలీస్ బాబు శుక్రవారం సాయంత్రం రాజేంద్ర %ూా%1, శివ %ూా%2, శేఖర్ %ూా%3 గా ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఎఫ్ ఐ ఆర్ నెంబరు : 163/ 2025, సెక్షన్ 299, సెక్షన్ 329(4), 324 (4) సెక్షన్ 79 పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు.


FIRST INFORMATION REPORT
1. District Chittoor P.S. Kuppam UPS Year 2025 FIR No. 163/2025
3. a) Occurrence of Offence : Day Thursday Date & Time From 10/07/2025 21:45
b) Information Received at P.S.: Date & Time 11/07/2025 17:00
c) General Diary Reference: Entry No 3 Date & Time 11/07/2025 17:00
4. Type of Information: Written
5. Place of Occurrence:
a) Distance and Direction From P.S. 2 Kms North-East
b) Address at Kamathamuru Road Kuppam
City/District Chittoor State Andhra Pradesh
6. Complainant / Informant :
a) Name Haritha
b) Father's /Husband's Name Palani
Age 37
d) Nationality Indian
Caste Ganda
g) Occupation Advocate
h) Address 4-220 Kuppam
City/District Chittoor State Andhra Pradesh
7. Details of known/suspected/unknown accused with full particulars:

# బాల్య వివాహాలు, టీనేజ్ ప్రెగ్నెన్సీ పై అవగాహన

(గుంతకల్
గుంతకల్ పట్టణంలోనే భాగ్యనగర్ అర్బన్ హెల్త్ సెంటర్ పరిధిలోనే కాలనీలలో శనివారము బాల్య వివాహాలు, ప్రెగ్నెన్సీ పై అవగాహన కార్యక్రమం ను వైద్య ఆరోగ్యశాఖ వారు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పిపి యూనిట్ హాస్పిటల్ వైద్య అధికారులు డాక్టర్ గంగాధర్, డాక్టర్ అరుణ, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ వేణుగోపాల్ లు స్థానిక ప్రజలకు లింగ వివక్షత, బాల్య వివాహాలు, టీనేజ్ గర్భం మరియు కీటక జనిత వ్యాధులపై అవగాహన కల్పించారు. మగ పిల్లవాడే వారసుడు మరియు వంశోద్ధారకుడు అనే మూడ నమ్మకాలు మరియు అపోహల కారణంగ స్త్రీల నిష్పత్తి గణనీయంగా తగ్గిపోతున్నదని, దీనికి తోడు స్కానింగ్ సెంటర్స్ లో లింగ నిర్ధారణ పరీక్షలు చేసి ఆడబిడ్డని తేలితే వెంటనే అబార్షన్లు చేసి స్త్రీల భ్రూణ హత్యలకు పాల్పడుతున్నారని, గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు చేసినా చేయించిన ప్రోత్సహించిన వారికి గర్భస్థ లింగ నిర్ధారణ నిరోధక చట్టం ప్రకారం వారు శిక్షార్హులని అవగాహన కల్పించారు. బాల్యవివాహాల అత్యంత ప్రమాదకరమని ,బాల్య వివాహం శారీరక, మానసిక ఆరోగ్యానికి హానికరం. అకాల గర్భధారణ వల్ల జబ్బులు, గర్భస్రావాలు పెరుగుతాయని, ఆడ పిల్లల విద్య పాడవడం, ఆర్థిక అవకాశాల లోపం ద్వారా, బాల్య వివాహాల , టీనేజ్ గర్భం ఏర్పడటమే కాక, మాతా శిశు మరణాలు సంభవిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ పద్మలత, హెల్త్ అసిస్టెంట్ సుధాకర్, ఎంఓ అసిస్టెంట్ రియాజ్, డేటా ఆపరేటర్ మోహన్, ఆషా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.
ఫోటో రైట్ అప్ ప్రజలకు అవగాహన కల్పిస్తున్న వైద్య అధికారి డాక్టర్ గంగాధర్

